



# జీవితంతో... 'పోరాటం'

అడివి సూర్యకుమారి

"స్త్రీకి విద్య, ఆర్థిక స్తోమతు ఉంటే గనక మగవాడి జులుం తగ్గుతుంది. అప్పుడీ వరకట్నపు చావులు ఆత్మహత్యలూ కూడా చాలా వరకూ ఉండవేమో!" ఏమంటావ్ అన్నట్లుగా అడిగింది సరోజ.

"పొరపాటు. ఆర్థిక స్తోమతు ఉండనీ, పి. హెచ్. డి. చేయనీ, బానిస భావం ఆమె రక్తంలోనే వుంది అది పోవాలి ముందు. అసలు మౌలికంగా మగవాడి మనస్తత్వంలో మార్పు రానిదే స్త్రీ జీవితం బాగు పడదంటాన్నేను' సాలోచనగా అంది సీత.

"నువ్వు మరి భూతద్దంలోంచి చూస్తావ్ సీతా! స్త్రీ ఆర్థికంగా 'నిలబడ గలిగితే సుఖపడుతుందని నా ఉద్దేశం. అతని మీద ఆధారపడనప్పుడు ఆమె కిక బాధేమిటి? ఇంటా బైటా చాకిరి చేసి వేళకి తిండి తిప్పలూ చూస్తుందాయె. నెలనెల అతని సంపాదనంతా ఆమే సంపాదిస్తుందాయె. ఇంక కలత లెందుకొస్తాయి? గొడవ లెందుకుంటాయి?"

అమాయకు రాలైన పసి పిల్ల మాటలకి నవ్వినట్లు నవ్వింది సీత. కొద్ది క్షణాలాగి.

'సరేగానీ, మా అత్తయ్య కూతురు సావిత్రి వాళ్ళు వూరొచ్చి మూడు నెలలైంది. వాళ్ళు మా యింటి కొచ్చినా నేనీసాగరంలోంచి బైటపడి దానింటికి పోలేదు. మొన్న బజారులో కన్పించి రమ్మని ప్రాణం తీసింది. తన కిక్కడికి ట్రాన్స్‌ఫర్ అయిందిలే. రేపు వెళదామా! తోడు రారాదూ?

'నా కావిడతో పరిచయమే లేదు. ఆదివారం శలవే అయినా బోల్డు పనుంటుంది నాకు' అంది సరోజ

'అబ్బ! ఒక్క ఆదివారం నాకోసం ఖర్చు

చేయరాదూ. కొద్దిసేపాలోచించి 'సరే! పది గంటల కొచ్చెయ్యి. వెళదాం' అంది సరోజ.

★ ★ · ★

మర్నాడు సీత, సరోజ రెండు బస్సులు మారి సావిత్రి ఇంటికి వెళ్ళేసరికి పదకొండు దాటింది. వీధి తలుపు తట్టగానే ఎనిమిదేళ్ళ పాప వచ్చి తలుపు తీసింది. సీతను చూడగానే–

"అమ్మా! సీతత్త వచ్చిందే' అంటూ లోపలికి, పరిగెత్తింది.

'వైర్‌లెస్ వెళ్ళి పోయింది రా ' అంది సీత నవ్వుతూ లోపలికి దారి తీసింది. హాల్లోని కుర్చీల్లో కూర్చున్నారిద్దరూ. సరోజ హాలు పరికించ సాగింది. అరమరలో వరుసగా పేర్చిన పుస్తకాలు సరోజ నాకర్షించాయ్. లేచి చూసింది. అవన్నీ సైకాలజీకి సంబంధించినవి. విసుగ్గా వచ్చి కుర్చీలో కూర్చుంది. చక్కటి ఫర్నిచర్. టి. వి. ఉన్నాయి. గదినంతా కలయచూస్తోంది సరోజ. అంతలో

"నీ చెత్త పాఠాలన్నీ ఆ కాలేజీ వెధవలికి చెప్పు నాక్కాదు". అంటున్న కటువైన కంఠధ్వని విన్పించింది

"ఇందాకొచ్చిన వాడెవడు?" మళ్ళీ అదే గొంతు .

"మా డిపార్టుమెంటులో పని చేస్తారావిడ రత్న అనీ, ఆవిడ తమ్ముడు ఈ రోజు వాళ్ళింట్లో ఫంక్షన్. మరిచి పోయారేమో, మనల్ని తన కూడా తీసుకొని రమ్మని అతన్ని పంపించింది' మృదువుగా, సన్నగా, వుందాగొంతు బహుశ సావిత్రిదే కాబోలు.

"స్కూటర్ తీసుకొచ్చాడేం, వాడి వెనకాల నిన్ను కూచో పెట్టుకుపోతాడటనా? పోక పోయావా?ఎర్రగా బుర్రగా బాగానే ఉన్నాడు. అంత దగ్గరగా నిలబడి మాట్లాడందే వినపడదా వాడికి? పరాయి మగాడితో అంత దగ్గరగా నిలబడి మాట్లాట్టానికి సిగ్గు లేదు నీకు? మళ్ళీ పంతులమ్మవి, పదిమందికి పాఠాలు చెబుతావు కాబోలు, ఇవేనా ఆ పాటాలు?"

# జీవితంతో ....'పోరాటం'

బిత్తర పోయింది సరోజ ఆ వాగ్ధాటికి. సీత వైపు చూసింది. సీత కూడా ఆలోచిస్తున్నట్లుగా కూర్చుంది.

చీమ చిటుక్కు మన్నా శబ్దం విన్పడేంత నిశ్శబ్దం ఆవరించుకుందక్కడ.

"నీకసలు బుద్ధుందా లేదా? ఈ రోజు ఫ్రెండ్‌తో సినిమా కెళ్ళాలని నా డ్రెస్ ఐరన్ చేసి ఉంచమని చెప్పానా? ఏది చెయ్యలేదుగా?' పొగరు, ఏమిటిలే, వీడు చెప్పింది చేయటమని కదూ?

'మీ స్నానం భోజనం పూర్తయే లోపల చేసిస్తాను. నిన్న వీలు కాలేదు'.

'ఎందుకౌతుంది? ఉద్యోగం వెలగబెడుతున్నావాయే చదువు కున్న దానివాయె, మొగుడి గుడ్డలు ఐరన్ చెయ్యటం నామోషీ కాదూ!నీ బోడి జీతం లేక పోతే గడవదను కున్నావా?మానెయ్! అదొక వంక దొరికింది ప్రతి దానికీ....." (వినరాని తిట్లు)" గట్టిగా విన్పిస్తున్నాయి లోపలి నుండి మాటలు.

సీత అక్కడున్న పత్రిక చేతిలోకి తీసుకొని చూడసాగింది. చాలా సామాన్యంగా. సరోజకి చాలా సిగ్గుగా, ఎలాగో వుంది. గొంతు తగ్గించి "ఆవిడ భర్త ఇంట్లోనే ఉన్నాడులా ఉంది. మనం రాకూడని సమయంలో వచ్చాంలా వుంది' అంది.

సీత పత్రికలో ధర్మపథం కోసం వెతుకుతూ 'ఔను. పది గంటలకే బైటకెళతాట్ట తను శలవ రోజైనా. కాని ఈ రోజెందుకో ఉన్నాడులా వుంది. సావిత్రి వచ్చి నిన్ను పలకరించలేదని అనుకోకు. కాస్సేపటికి కాని బైటకి రాదు అమ్మయ్య. ఇదిగో ఇక్కడుంది" అంది సీత.

'ఏమిటి?'

'ధర్మపథం'.

'ష్! ఇదో మాలోకం. "విసుక్కుంది సరోజ. టేబుల్ మీది హిందూ తీసుకొని చూడసాగింది.

"ఆ షేవింగ్ సెట్ యిలా తగలెయ్యి. కాసని వేన్నీళ్ళు కూడా ! బాత్ రూమ్‌లో వెన్నీళ్ళు పెట్టావా?లేదా?' ఆ కంఠంలో కర్కశత్వం.

పాప హాల్లో కొచ్చి 'అత్తా! అమ్మ ఇప్పుడే వస్తానంది. మిమ్మల్ని కూర్చోమని చెప్పమంది. మంచినీళ్ళు కావాలా?' అడిగింది.

'ఆ! కాసిని తెచ్చి పెట్టవే? అన్నయ్యేడి?' అడిగింది సీత.

'దొడ్లో వాడి ఫ్రెండుతో ఆడుకొంటున్నాడు' టి. వి. వస్తుందిగా. పెట్టుకోలేదేం పాపా?' అడిగింది సరోజ.

'అమ్మో! నాన్నగారున్నప్పుడు టి. వి. గాని రేడియో గాని పెట్టటమే. అమ్మొక సారి రేడియో పెట్టిందని నాన్న బాగా తిట్టారు. అప్పటి నుండి మేమేం పెట్టుకోము".

"పాపా!' లోపలినుండి సావిత్రి కేక.

'అమ్మ పిలుస్తోందత్తా' లోపలికి వెళ్ళింది పాప.

'టి. వి. కొనుక్కుందెందుకు మరి చూడనప్పుడు?' ఆశ్చర్యంగా అడిగింది సరోజ.

సీత ధర్మపథం లోకి వెళ్ళింది మళ్ళీ. కొంచెం సేపటికి–

'అత్తా' పాప వచ్చింది. "అమ్మ నిన్ను , ఈ ఆంటీని రమ్మంటోంది' అంది.

'వద్దులే ఇక్కడే ఉంటాం' ఖంగారుగా అంది సరోజ.

సీత లేచి 'పద' అంటూ లోపలికి నడిచింది. ఆమె వెనకే భయం భయంగా వెళ్ళింది సరోజ.

"క్షమించండి. పనివేళకదూ! రాగానే పలకరించలేకపోయాను. రండి" అంది చక్కటి చిరునవ్వుతో సావిత్రి. మృదువుగా సభ్యతగా వున్న సంభాషణ, చక్కటి పర్సనాలిటితో తల దువ్వుకోకపోయినా వ్రేలి ముడితో కూడా చాలా అందంగా కన్పిస్తోందామె.

"నా ఫ్రెండ్ సరోజ. బ్యాంకిలో పని చేస్తుంది" అంది సీత.

'మా సావిత్రి. ఇక్కడి ఉమెన్స్ కాలేజీలో సైకాలజీ లెక్చరర్' అంది. పరస్పర పరిచయా లయ్యాక దొడ్లో బాదంచెట్టుకింద కుర్చీలు వేయించింది సావిత్రి. చెరో కప్పు కాఫీ యిస్తూ,

"ఆయనకి భోజనం పెట్టి పంపించి వస్తాను. ఏమనుకోకండి" అంది


'ఫర్వాలేదు. నీ పనులు కానిచ్చుకో' అంది సీత.

సావిత్రి హడావిడిగా లోపలి కెళ్ళింది. సరోజ కాఫీ తాగుతూ 'ఇది స్వంత ఇల్లేనా?' అడిగింది. కిచెన్‌కి ఎదురుగా ఉన్నాయి యిద్దరి కుర్చీలు.

'ఆ! మా అత్త సావిత్రికి కట్నం బాగానే ఇచ్చింది. ఆయన సావిత్రికన్నా తక్కువే చదివాడు. అయినా మగవాడు కదా! తప్పులేదు ఆడపిల్ల తండ్రికి. ఆ డబ్బు దాచిపెట్టి ఈ ఇల్లు కొన్నా డతను" అంది సీత సీరియల్ చదువుతూ.

'ఏం చేస్తారియన?'

"పి. డబ్ల్యూ. డి. లో యు. డి. సి."



'అతను అలా మాట్లాడతాడేం ఆవిడతో అంత చదువుకున్న భార్యతో అలాగేనా మాట్లాడేది? బొత్తిగా సంస్కారం, సభ్యత లేనట్టుంది. పైగా మనం ఉన్నామనైనా ఆలోచించలేదు చూడు' అంది సరోజ.

'ఏయ్! ఇలారా?' మళ్ళీ ఉరుములాంటి కేక.

డైనింగ్ టేబుల్‌మీద గిన్నెలు పెడుతున్న సావిత్రి హాల్లోకి పరిగెత్తింది.

"నీ కెన్నిసార్లు చెప్పాలి? ఎక్కడి వస్తువు లక్కడుండాలని? ఆ మాటంటే పిల్లలు పెడ్తారంటావ్? ఆ! అసలు నీ కెప్పటికి బుద్ధొస్తుంది? ఆ! ఎంతకాలమే? ఎంతకాలమని చెప్పను. ఎప్పటికి తెలుసుకుంటావ్ నువ్వు? టేబుల్‌మీదుండాల్సిన పేపర్ కుర్చీలో ఎందుకుంది? నీ కా యూనివర్సిటీ వాళ్ళెలా ఇచ్చారో డిగ్రీ. తీసికెళ్ళి ఏ పొయ్యిలోనో వెయ్యరాదూ!

"అయ్యో! ఆ పేపరు నేనే చదువుతూ కుర్చీలో పెట్టాను. నా మూలంగా అనవసరంగా ఆవిడ మాటలు పడ్తోంది. ఖంగారుగా అంది సరోజ. ప్రాణం చివుక్కుమంది. అక్కడ కూర్చోవాలనిపించటం లేదామెకి. అతననే మాటలు వినలేకపోతోంది.

"ఈ దువ్వెన కన్పడి ఛావదేం. తమరు తల సింగారిస్తూ ఏ డబ్బామీదో, వంటింట్లోనో, టి. వి. మీదో పెట్టుంటారా! తీసుకురాథో? వెతుకు ఎక్కడుందో ఛీ...... ఛీ..... ఒక్క పని సక్రమంగా చెయ్యవు. నిన్ను నీ ప్రయోజనం లేదుథో" నీకీ జన్మకి జ్ఞానం రాదు."

సావిత్రి గొంతు వినపడటంలేదు.

కొద్ది క్షణాలకి భోజనానికొచ్చాడతను.

సావిత్రి నేతి గిన్నెతో నిలబడిందక్కడ. ఆవిడ ఓర్పుకి, సహనానికి ఆశ్చర్యపోతోంది సరోజ.

"ఈ కూర ఇలా తగలడిందేం. ఉప్పులేదా కొంపలో? లేదా వాడితో వెనకాల కూచొని పోలేకపోతినే అన్న దిగులుతో మరిచిపోయావా ఉప్పెయ్యటం" ఛీ..... ఛీ..... వంట చెయ్యడం కూడా రాదు. నీకేం చేతనవును. ఇంక ఏడవటం తప్ప. 'మజ్జిగెక్కడుందో చెప్పు?'

"అయ్యో! అదేమిటి? కూర బాగోకపోతే పప్పుంది. చారు ఉంది. వేసుకోండి. అప్పుడే మజ్జిగా? ఏం తిన్నారని?"

'తిన్నది చాలు' విసురుగా మజ్జిగ గిన్నె మూత లాగేసి కంచంలో పోసుకున్నాడు. గబగబ తిని లేచిపోయాడు.

సావిత్రి టేబుల్ నానుకొని కొద్ది క్షణాలలాగే నిలబడింది. తేరుకొని అవన్నీ సర్దుతోంది.

సరోజ మౌనంగా చూస్తోందంతా. సీత ఇంకా పత్రికని వదలలేదు. కథ కాబోలు చదువుతోంది.

'ఇదిగో! ఈ పెట్టెలో డబ్బు తక్కువగా ఉందే?' అడిగాడతను.

'నిన్న పాపకి గౌను ఒకటి తీసుకున్నాను.' అంది సావిత్రి.

# సలహా

మనిషి,
మమతల హృదితో
పయనం సాగించు
నీ బాధా గాథ తీరటానికి!
సమత సన్నిధిలో
శయ నించు
నీ వెతల గతుల భారం పోవటానికి!
కాని
మత మౌఢ్యపు
కుల జాడ్యపు
గోడల్లో మాత్రం
తిరుగకు –
శిథిలం కాని
పదునైన శిలలవి
నీ అంతం చూసేదాక
నిన్నొదలవవి –

–దాశరపు బాబూరావు

# జీవితంతో ... 'పోరాటం'

'ఇలారా!' పిలిచాడతను. చేతులు కడుక్కొని లోపలి కెళ్ళింది సావిత్రి. అతని గొంతు కంచులా మోగుతోంది.

"నాకు చెప్పకుండా ఎందుకొన్నావే? ఎంతయింది?'

"నూట పాతిక"

"నూట పాతిక రూపాయలా? ఏది? ఇదేనా? ఈ వెలిసిపోయిన రంగు గౌనేనా? ఇది ఇరవై రూపాయలకంటే ఖరీదు చేస్తుందా? ఎవడో నీకు బాగా గుండు గీశాడు. వెలిసిపోయిందే యిది! సెకెండ్‌హాండ్ గౌన్లుంటాయే. అట్లా ఉంది. ఆ! నీ సొంత తెలివి తేటలుపయోగించొద్దని నీ కెన్నిసార్లు చెప్పాను. నువ్వు చేసే పనులన్నీ ఇట్లాంటి..... (అక్కడొక బూతు మాట) సావిత్రి మాట్లాడలేదు. వినలేనట్లు చెవులు మూసుకొంది సరోజ.

"ఇంకా డెబ్బై రూపాయలుండాలే" ఆరాగా అడిగాడు.

'అవీ, అవి... నా కొలీగ్ ఒకామెకి చాలా అవసరమంటే ఇచ్చాను. ఫస్ట్ కిచ్చేస్తుంది.'

"ఎవణ్ణడిగిచ్చావ్? ఏం నీ దగ్గర అంత ఎక్కువగా డబ్బు మూలుగుతోందా? నాకు చెప్పకుండా ఒక్కపైసా ఖర్చుపెట్టినా ఊరుకోనని, ఎముకలు విరగబొడుస్తానని తెలుసుగా. తెలిసీ ఇచ్చావంటే నువ్వెంత తెగించిన దానివో ఇంకాలోచించాలి.' సంపాదిస్తున్నాను. వీడికి చెప్పేదేంటిలే అనికదూ! ఖబడ్దార్! పాతేస్తానేమనుకున్నావో! నాకు చెప్పకుండా ఏమన్నా చేశావంటే.

'అదేం' కాదండీ. పాపం చాలా ఇబ్బందిలో ఉందావిడ ఇంటికొచ్చి అడిగితే కాదనలేకపోయాను'

'ఔను మరి. నీది జాలిగుండాయె. వచ్చే నెల దానిదగ్గర ఆ డెబ్బై రూపాయలు తీసుకొని నీ రిక్షా ఖర్చులకి వాడుకో, వచ్చే నెల నీకు డబ్బిచ్చేదిలేదు అసలు నీకెన్నిసార్లు చెప్పినా బుద్ధిరాదేం. నాకు చెప్పకుండా ఏ పని చెయ్యకు. బట్టలు ఐరన్ చేశావా?

'ఆ'

'ఆ వచ్చిందెవరు?'

'మా సీత. దాని ఫ్రెండు'

'ఎందుకొచ్చారు?'

'ఊరికెనే. చూట్టానికి'

"ఏముంది చూసేందుకు? పనిపాటలేదు. రోడ్లు పట్టుకు తిరిగేందుకు'

సరోజ మొహం కందగడ్డలా అయింది. 'సీతా నీకు బుద్ధిలేదే, ఇలాంటివాళ్ళ కొంపకి తెచ్చేవే నన్ను? ఛీ ఇంకెప్పుడూ నీతో రాను'

సీత పత్రిక చదవటంలో లీనమై బాహ్య ప్రపంచాన్నే మరిచిపోతుంది. 'ఆ! ఏమిటి? అంది చివరి మాట బుర్రకెక్కగా.

'ఏం సీతా! బాగున్నారామ్మా!' దొడ్లోకొచ్చాడతను. అతను రాగానే ఇద్దరూ లేచారు.

'ఆ!' అంది సీత.

'మీ ఆయన్ని పిల్లల్ని కూడా తీసుకు రాకపోయావా?'

'ఆ ! ఆయనకి వీలుకాదులెండి. మీ వాళ్ళంతా బాగున్నారా! ఉత్తరాలొస్తున్నాయ్యా!'

'ఆ' అంతా బాగానే ఉన్నారు. ఈమె.

'ఈమె నా ఫ్రెండ్ సరోజ. బ్యాంకిలో పనిచేస్తోంది.

'అలాగా. నమస్కారం కూర్చోండి. అరె నిలబడే ఉన్నారేం! అయినా లోపలికొచ్చి కూర్చోకపోయారా ఎండగాలేదూ?

ఆశ్చర్యంలోంచి తేరుకొంది సరోజ. అతను ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నాడు.

'మీ ఆయన ఇప్పుడు బాగున్నాడా సీతా? నిన్నేం తిట్టట, కొట్టటంలేదుకదా! తాగుడు పేకాట అన్నీ మానుకున్నట్లేనా? ఇంకా సాగిస్తున్నాడా?

'ఇప్పుడలాంటివేంలేవు. బాగానే ఉన్నారు' అంది సీత కించపడుతూ.

'బాగుంటేసరే. మళ్ళీ అటువైపు వెళితే చెప్పు నా ఫ్రెండొకడు పోలీసు డిపార్టుమెంటులో పని చేస్తున్నాడు. మూణ్ణిముషాల్లో మూయిస్తా నాలుగు రోజులు జైల్లో వుంటే తెలుస్తుంది'

'డాడీ! నీకోసం ఎవరో వచ్చారు' అంది పాప.

'మీ అమ్మ మాట్లాడుతోందా?' అన్నాడు. వెనక్కి తిరిగేసరికి సావిత్రి పిల్లలకి కంచాల్లో అన్నం పెడుతూ కన్పించింది 'వెళ్తున్నా! సీతా! వనుంది అప్పుడప్పుడు వస్తుండండి' అని వెళ్ళిపోయాడు.

'పద లోపలికెళదాం' అంటూ లోపలి వైపుకి నడిచింది సీత. అక్కడింక ఒక్కక్షణం కూడా వుండాలనిలేదు సరోజకి 'పోదాం సీతా' అంది. సావిత్రి కళ్ళు ముక్కు ఎర్రగా ఉన్నాయి. ఆమె ముఖంలో అవమానం ఆత్మన్యూనతా తాలూకు చిహ్నాలు తమకేసి చూడకుండా మాట్లాడిస్తున్నాయి.

వంట. మి రొచ్చారేగాని నాకు మాట్లాడేందుకు పలుకాలేదు. ముందు భోంచేద్దాం అంది కంచాలు పెడుతూ.

'పచ్చండి!" మొహమాటపడూ_ అంది సరోజ.

చివరికి సావిత్రి. సిత బలవంతంతో భోంచెయ్యక తప్పిందికాదు. అతను కూర ఎందుకంత అసహ్యించుకున్నాడో గాని చాలా బాగుంది సావిత్రి అమృతహస్తం అన్పించింది. భోజనం చేశాక కాస్సేపు కాలేజీ కబుర్లు చెప్పింది సావిత్రి. ఆమెను తన ఇంటి కాహ్వానించింది సరోజ నాలుక్కావటంతో బైటపడ్డారిద్దరూ. దారిలో.

"మి ఆయన్ని గురించి అలా మాట్లాడ్తాడేం. తనకెందుకు? ఇంట్లో పెళ్ళాన్ని గౌరవించటం చేతకాదు. అవిణ్ణి మాటలతో హింసిస్తూ ఎదుటి వాళ్ళ సంసారం గురించి సలహాలు ఇస్తున్నాడు. నిజంగా నాకతనంటే చాలా అసహ్యంగా వుంది. అవిణ్ణి చూస్తే చాలా ఆశ్చర్యంగా వుంది. అంత విద్యాధికురాలు అసలిన్ని మాటలెలా అతనితో పడుతుందో నాకర్థం కావటంలేదు. పురుగును విదిలించినట్లు విదిలిస్తాడేం మనిషిని? ఎదుగుతున్న పిల్లల ఎదుట తల్లినలా అగౌరవపరుస్తూ మాట్లాడితే తల్లిపట్ల వాళ్ళ కెలాంటి తేలికభావం ఏర్పడుతుందో తెలుసా? వాళ్ళామెని లెక్క చేస్తారా? అదిగాక అలాంటి వాతావరణంలో పెరిగే పిల్లలు ఎలా తయారౌతారో బాబోయ్ తలుచుకొంటే భయమేస్తుంది. నెలకి పదిహేను వందలు సంపాదించుకొనే ఆమెకి పిల్లకి గౌనుకొనే స్వాతంత్రంలేదా? ఫ్రెండుకి అప్పిచేందుకు వీల్లేదా? అన్నిటికీ లెక్కలు చెప్పాలా? అయినా అబ్బ! ఎంత అనుమానం మనిషి? అంత అనుమానప్పునుగుతో ఆవిడ ఎలా కాపురం చేస్తోందో గానీ. ఎంత అసభ్యంగా మాట్లాడ్తాడు!అవతల మనం ఉన్నామన్న ఇంగిత జ్ఞానమైనాలేదు. మనల్ని గురించి కూడా ఎలా అన్నాడో విన్నావా? ఇంకెప్పుడు నన్నిలాంటి కొంపలకి తీసుకురాకు. దరిద్రపుమనిషి. అరే-పేపర్ అవతల పెట్టారని ఎన్నిమాటలన్నాడు? రోజూ యింతేనా?లేక మనం వచ్చామని తన దర్పాన్ని ప్రదర్శించాడా? ఎంత శాడిజం. ఇలాంటి మనిషితో వేగుతున్న ఆవిడ సహనం కాదు కాదు ఆవిడ చేతకానితనం అనాల్సిందే. ఇతనికంటే మి ఆయనే నయమన్పిస్తోంది నాకు·కోపమొస్తే నాలుగుబాది అది తాగితేనే పాపం తర్వాత మళ్ళీ ప్రాణం ఒకెత్తులా చూసుకుంటాడు. అనుక్షణం మాటలతో అవతలి వ్యక్తిని చిత్రహింసపెట్టి ఆనందపడే ఈ రకం మనుషులు కూడా ఉంటారా! అబ్బ! ఎంత భయంకరమైన మనిషి? పైకి చూడు ఎంత మర్యాదగా మాట్లాడాడో! పాపం ఆవిడ మనవైపు చూసేందుకే అభిమానపడింది. మనం విన్నామని ఆవిడ ఎంత బాధపడుతుందో!'

"మరి! ఆ రోజు నువ్వేమన్నావ్!ఆర్థికస్తోమతుగల స్త్రీ సుఖపడుతుందంటివే నాకంటే సుఖపడుతోందా

# ఇ·వేమన·పద్యాలు




సావిత్రి నేనాయన తాగికొట్టిన రోజే బాధపడ్తాను కాని సావిత్రి క్షణక్షణం... అతని మాటలకి చిత్రహింసలు పడుతోంది. మనిషిని ప్రత్యేకంగా కాల్చనక్కరలేదు. మాటలు చాలవూ, దాని కర్మ అలా వుంది. ప్చ్! అంతే దాని జీవితం. నాకందుకే తనంటే జాలి. మా బంధువుల్లో బాగా చదువుకున్నది పెద్ద ఉద్యోగం చేస్తున్న ఆడపిల్ల అదొక్కర్తే. అందుకే అదంటే మా అందరికి ఎంతో ప్రేమ. అభిమానం. కాని దాని జీవితం మటుకు మా జీవితాలకంటే అధ్వాన్నంగా తయారైంది. ప్చ్! దానికి తెగింపులేదు. జీవితంతో పోరాటం అలా సాగిస్తూనే ఉంది.

"అలా అనకు సీతా! ఏదిశృతిమించరాదు. భీతితో పారిపోయే కుక్కను తరిమి తరిమి కొట్టామనుకో దానిక్కాస్త ఆసరా దొరికినా వెనక్కి తిరిగి ఎదురు తిరిగిందంటే ఎంతమందినైనా ఇట్టే ఎదిరిస్తుంది తెలుసా! ఆవిడ ఓర్పు సహనం అగ్నిపర్వతంలాంటివి అవి ఏదో ఒకనాడు భరించలేని వేళ బ్రద్దలవకమానవు. అప్పుడతను అందులో కొట్టుకు పోక మానడు. చూస్తుండు' అంది సరోజ.